


## నేడు అమెరికా నుండి టీడీపీ నేత నాయుడు రాక



**నరసాపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీయువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సోమవారం నరసాపురం రామన్నారు. సెప్టెంబర్ 6 7 తేదీలలో నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర పూర్తయిన అనంతరం 9వ తేదీన అమెరికా వెళ్లారు.

చంద్రబాబు అరెస్టు అయిన తర్వాత నుండి నరసాపురంలో నిర్విరామంగా నిరసన దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉద్యమంలో పాల్గొనేందుకు నాయుడు నరసాపురం వస్తున్నట్లు, ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తెలిపారు.

17 సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,2 అక్టోబర్ 2023



# స్వచ్ఛతాహి సేవలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏలూరు జిల్లా

### అందరి భాగస్వామ్యం, సమిష్టి కృషితోనే ఇది సాధ్యం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన "స్వచ్ఛతా హి సేవ" శ్రమదాన కార్యక్రమంలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని 735 గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమం కింద ర్యాలీలు, శ్రమదానం వంటి 1470 కార్యక్రమాలను నిర్వహించాలనే లక్ష్యానికి 1996 కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నూరుశాతం పైగా లక్ష్యాలను సాధించి రాష్ట్రంలో ఏలూరు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందనలు తెలిపారు.ఏక్ తారిక్ - ఏక్ గంటా- ఏక్ సాత్ కింద "స్వచ్ఛతాహిసేవ"-"స్వచ్ఛపక్వాడ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను అన్నిరంగాల్లో ముందడుగు వేసేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే గత ఈ నెల 15 నుంచి 30 వరకు స్వచ్ఛతా హి సేవా-2023 కార్యక్రమాల అమల్లో కూడా రాష్ట్రంలోనే ఏలూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. జిల్లాలో 11 వేల 328 కార్యక్రమాలు స్వచ్ఛతా హి సేవా కింద పూర్తిచేయగా 4 లక్షల 47 వేల 522 మంది వ్యక్తులు 21 లక్షల 67 వేల 677 గంటల పాటు పనిచేయడంతో ఏలూరు జిల్లాకు మొదటి స్థానం లభించింది. స్వచ్ఛతాహి సేవా కార్యచరణలో భాగంగా 9 వేల 602 చిత్రాలు సంబంధిత పోర్టల్లో అప్‌లోడ్ చేయబడ్డాయి.

# వయోవృద్ధులను ఇబ్బంది పెడితే చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరిక





**భీమవరం,మేజర్‌న్యూస్:** వయోవృద్ధులను ఇబ్బంది పెట్టేవారికి ఇబ్బందులు తప్పవని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు.ఆదివారం భీమవరం బ్యాంక్ కాలనీ లోని శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి భవనం నందు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల స్పందన కార్యక్రమం ద్వారా సుమారు 10 నుండి 15 సీనియర్ సిటిజన్స్ సమస్యలపై ఫిర్యాదులు జిల్లాలో అందుతున్నాయన్నారు. ఇన్ని ఎక్కువ ఫిర్యాదులు ఎందుకు అందుతున్నాయి, దీనిలో వాస్తవం ఎంత అనేది కూడా సమీక్షించడం జరిగిందన్నారు. విచారణలో సీనియర్ సిటిజన్స్ నూరు శాతం ఇబ్బంది పడుతున్నట్లు తేలిందన్నారు. కొందరు ఆస్తులు అన్ని పిల్లల పేరున వ్రాయడం, పదవీ విరమణ అనంతరం వచ్చే డబ్బు మొత్తాన్ని వారికి ఇవ్వడం, తదితర కారణాల వలన తదనంతరం పిల్లలు వారిని పట్టించుకోకపోవడం జరుగుతుందని గమనించడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ ని ఇబ్బంది పెట్టే వారికి ఇబ్బందులు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ట్రిబ్యునల్ ద్వారా సమీక్షించి వారి ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయడం, వయోవృద్ధులకు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించడం, దోషులుగా తెలిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం ఉంటుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అంటే గత అనుభవాలతో నిండిన విజ్ఞానం కలిగిన వ్యక్తులని, మన తల్లి ఎలాగైతే మంచి చెడులను చెప్తారో అలాగే వారు కూడా వారి అనుభవాన్ని మనకు తెలియజేసే గొప్ప వ్యక్తులు అన్నారు. వయోవృద్ధుల పట్ల గౌరవంగా ఉండడం పిల్లలకు నేర్పించాలని,వయోవృద్ధులు వచ్చేతరానికి ఆదర్శం అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా వయోవృద్ధులను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. భారతీయ సంస్కృతిలో చిన్నప్పటినుంచి వృద్ధులు, పెద్దల పట్ల ఎలా మెలగాలో నేర్పించడం జరుగుతుందన్నారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటే వారి కుటుంబ విలువలు బాగుంటాయని, ఇప్పటి తరంవారు వాటిని కోల్పోతున్నారన్నారు. పెద్దలకున్న సహనం, ఓర్పు ఇప్పటి తరం వారికి లేదని, మన అనే వారు తోడుగా ఉంటే ఆ ధైర్యమే వేరన్నారు. వృద్ధులు వారి బాధ్యతలను గుర్తు పెట్టుకోవాలని, వారు నేర్పించే విలువలతోనే అందరూ పెరిగి పెద్దవారమయ్యామన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించి మేమెంటో, శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి జి.సిహెచ్ ప్రభాకర్, అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబర్ మెళ్ళం దుర్గా ప్రసాద్, భీమవరం డివిజన్ సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ అధికారి చంద్రాజీ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అడ్డాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకయ్య, స్టేట్ జనరల్ సెక్రటరీ కే రామచంద్రరావు, అడ్వైజర్ వీరారావు, భీమవరం అసోసియేషన్ అధ్యక్షులు నల్లం వెంకట నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోనం పాండురంగారావు, ఇతర సభ్యులు, కట్రెడ్డి సత్యనారాయణ, గాంధీ, రామయ్య, వయోవృద్ధులు, పలువు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన, పచ్చదనంతో ప్లాస్టిక్ రహిత ఏలూరు జిల్లా

### కలెక్టరేట్‌లో స్వచ్ఛతాహి సేవలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్





**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాను 'చెత్త రహిత' జిల్లాగా నిలిపేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిలుపు నిచ్చారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం 'స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగం 'ఏక్ దిన్ - ఏక్ గంట ' శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ "స్వచ్ఛతా హిసేవ"- 2023 కార్యక్రమాల అమలులో ఇప్పటికే రాష్ట్రంలో ఏలూరుజిల్లా ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా అందరూ భాగస్వాములై జిల్లాను మరింత పరిశుభ్రత కలిగిన జిల్లాగా ఉంచేందుకు కృషిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన , పచ్చదనంతో, ప్లాస్టిక్ రహిత ఏలూరు జిల్లాను రూపొందించడంలో ప్రతీ ఒక్కరి ప్రోత్సహకం, సహకారం ఎంతో అవసరమన్నారు. స్వచ్ఛత పట్ల భాగస్వామ్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ప్రతీ ప్రభుత్వ కార్యాలయాన్ని పరిశుభ్ర వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉంచేందుకు సంబంధింతఅధికారులు,సిబ్బంది కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఏ పిడి ఆర్.విజయరాజు,కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి,సూపరింటెండెంట్‌లు చల్లన్నదొర ,చలపతి, షా,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

### - 'మండలి' చైర్మన్ మోషేన్ రాజు పిలుపు



**భీమవరం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని పౌరులు భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఉద్ఘాటించారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పాల్గొని స్వచ్ఛతా కార్యక్రమాలను విద్యార్థులతో కలిసి స్వయంగా నిర్వహించారు. తొలుత 11వ వార్డు బిఎన్ రోడ్డు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొనీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొద్ది సమయం స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదుపరి 33వ వార్డు అభిరుచి హోటల్ ముందు గల గొల్లవాని తిప్ప కెనాల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి స్వచ్ఛత శ్రమదానాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరిం చుకొని భారత ప్రధాని, రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామాలు, పట్టణాలు అన్ని ప్రాంతాలలో స్వచ్ఛత ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. స్వచ్ఛత లేకపోతే అనారోగ్యానికి గురయ్యి సమాజంమొత్తం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ ఆనాడే స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి స్వయంగా వారే నెత్తిన తట్ట పెట్టుకుని చీపురుతో పరిసరాలపరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంటూ పరిసరాలను కూడా శుభ్రంగాఉంచాలనిఅప్పుడే ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు. గతంలో బహిరంగ మరుగుదొడ్లు ఉండేవని వాటి కారణంగా ఎన్నో వ్యాధులు ప్రబలేవని, నేడు అటువంటి పరిస్థితి లేకుండా పేదవారికి సైతం మరుగుదొడ్ల ఏర్పాటు ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికిఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనరు యం.శ్యామల, తహశీల్దారు వై రవి కుమార్, యంపిడివో కె వెంకట లక్ష్మి, మున్సిపల్ ఇంజనీరు పిత్రినాథ రావు, వార్డు నాయకులు, వార్డు సచివాలయం సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్‌తో బాపూజీ కలను సాకారం చేయాలి





ఏలూరు, మేజర్ న్యూస్: పరిశుభ్రతే సేవ అనే బాపూజీ స్వచ్ఛభారత్ అభియాన్ కలను సాకారం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆదివారం ఉదయం ఏలూరు వసంత మహల్ సెంటర్ లోని పొట్టి శ్రీరాములు పార్క్ వద్ద బిజెపి ఏలూరు అసెంబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిజెపి నాయకులతో కలిసి గారపాటి చౌదరి చీపురు పట్టుకొని చెత్తను ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం చుట్టూ ఉన్న మొక్కలను తొలగించి విగ్రహాన్ని నీటితో శుభ్రంగా కడిగి పూలమాలవేసి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. మొక్కుబడిగా కాకుండా బిజెపి నాయకులు గంటకు పైగా చేసిన శ్రమదానంతో పరిసర ప్రాంతాలు శుభ్రమయ్యాయి. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ అభియాన్ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, మన చుట్టూ ఉన్న బహిరంగ ప్రదేశాలు, పార్కులు, వీధులు, బస్టాండ్ వంటి వాటిలో కనీసం ఒక గంట పరిశుభ్రం చేయాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ జయంతి ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సి హెచ్ విక్రమ్ కిషోర్, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, ఏలూరు అసెంబ్లీ కో కన్వీనర్ బాడిత నారాయణరావు, మండల అధ్యక్షులు బర్మా లక్ష్మణరావు, వీరవల్లి శ్రీనివాస్, నడపన దానభాస్కర్, బిజెపి నాయకులు రేఖపల్లి ప్రసన్నకుమార్ , ముద్దాడి జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టిన ఎమ్మెల్యే 'ముదునూరి'



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**స్వచ్ఛభారత్ అనేది మన అందరి బాధ్యత,నిరంతర ప్రక్రియఅని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో ఆదివారం ఉదయం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమమును చేపట్టారు.. ఈ కార్యక్రమంనకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పట్టణంలో థామస్ బ్రిడ్జి వద్ద నుండి రుస్తుం బాధ బల్లకట్టు వంతెన వరకు జాతీయ రహదారి (ఎన్ హెచ్ -216) ఇరుపక్కల ఉన్న చెత్త వేరే కార్యక్రమంలో ఆయన అందరితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను స్వయంగాతీయడంజరిగింది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా చేయాలని అందరినీ ఉత్తేజపరిచారు. స్వయంగా పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచు కున్నారు.చీపురు పట్టుకునిశుభ్రంచేశారు. నరసాపురం ప్రధాన కాలువ గట్టు ఒడ్డున పాడవేసిన ప్లాస్టిక్ గ్లాసులను గమనించిన ఆయన వాటిని శుభ్రంగా తీయడం జరిగినది .వీటికి కారకులైన షాపులు వారికి నోటీసులు ఇచ్చి డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు డా.కె వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ వార్డు కౌన్సిలర్లు, కేసరి గంగరాజు, సిర్రా కాంతమ్మ,కావలినాని,మల్లాడిబుజ్జి, బర్రెశంకర్, గోరి సత్తిబాబు,1,నుండి15,క్లస్టర్ల సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది ,పట్టణ ప్రజలు, పాల్గొన్నారు.

## భూలోకమ్మ అమ్మవారిని దర్శించుకున్న 'తపన'చౌదరి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు రెండో డివిజన్లోని బావిశెట్టి వారి పేటలో గల శ్రీ భూలోకమ్మ తల్లి అమ్మవారి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జిల్లాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ తపన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గారపాటి చౌదరిని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మలశ్రీను,సభ్యులు మేకల సీతయ్య ,బావి శెట్టి నందకుమార్, గుండు శివాజీ,సంకాబత్తుల నాగరాజు, పల్లంట్ల పరమేశ్వరరావు, పల్లంట్ల శ్రీనివాసరావు, పల్లంట్ల జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో కానిస్టేబుల్‌పై యువకుడు దాడి



**ఆగిరిపల్లిమేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున వినాయక నిమజ్జనం సందర్భంగా కానిస్టేబుల్ నరేంద్ర నిబంధన పాటిం చాలని తెలుపగా, ఉలాస రామకృష్ణ అనే అతను మద్యం సేవించిన మత్తులో కానిస్టేబుల్ తలపై బలంగా కొట్టగా, అపస్మార్క స్థితిలోకి కానిస్టేబుల్ వెళ్లాగా.వెంటనే కానిస్టేబుల్ నరేందర్‌ను విజయ వాడలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# విజయవాడ ఆసుపత్రిలో పరామర్శించిన జిల్లా ఎస్పీ



### వినాయక నిమజ్జనంలో కానిస్టేబుల్‌పై యువకుడు దాడి

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున వినాయక నిమజ్జనం సందర్భంగా కానిస్టేబుల్ నరేంద్ర నిబంధన పాటించాలని తెలుపగా, ఉలాస రామకృష్ణ అనే అతను మద్యం సేవించిన మత్తులో కానిస్టేబుల్ తలపై బలంగా కొట్టగా, అపస్మార్క స్థితిలోకి కానిస్టేబుల్ వెళ్లాగా,. వెంటనే కానిస్టేబుల్ నరేందర్ ను విజయవాడలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగానే ఉందని,ఆదివారం విజయవాడ ఆసుపత్రిలోఉన్నకానిస్టేబుల్నుజిల్లా ఎస్పీపరామర్శించారు .ఈ కార్యక్రమంలో నూజివీడు డిఎస్పి, నూజివీడు రూరల్ సీఐ తదితరులు పాల్గొన్నారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు, కానిస్టేబుల్ నరేంద్రని మెరుగైన చికిత్స నిమిత్తం నుజివీడు డి.ఎస్.పి , ఆగిరిపల్లి ఎస్ ఐ పర్యవేక్షణలో హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌కి తరలించారు.

## స్వచ్ఛాత పరిశుభ్రత పాటించడం ప్రజలందరి భాధ్యత: సర్పంచ్ లక్ష్మి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి బస్టాండ్ ఆవరణలో ఆదివారం తలపెట్టిన స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు మాట్లాడుతూ ఈ సేవను ప్రతి ఒక్కరూ భాద్యతగా స్వీకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి అన్నారు. ఎంపీడీవో పి శంకర్రావు మాట్లాడుతూ ఒక్క రోజు కార్యక్రమంలా కాకుండా,నిత్య జీవితంలో పరి శుభ్రత విధానాన్ని పాటించాలన్నారు. పంచాయతీ ఈవో బొల్లినేని ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ%జూ% అన్నివర్గాల ప్రజలు, భాగస్వామ్యంతోనే సాధ్యమని,ఇది ప్రజా ఉద్యమంగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడికార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొంతేరులో వయోవృద్ధులకు సత్కారం



**యలమంచిలి, మేజర్ న్యూస్:** కొంతేరులో జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయం ఆవరణలో పోలింగ్ బూత్‌లు 64, 65 స్థాయిలో గ్రామ రెవిన్యూ అధికారి గెడ్డం చిన సత్యనారాయణ, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పాలింకి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇద్దరు వయో వృద్ధులలను సత్కరించారు. కత్తుల నవోమణి82 సంవత్సరాలు,వర్ధినీడి నరసింహారావు83 సంవత్సరాలు వయసుగల పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, పోలుకొండ ఏలీయా భక్త సింగ్, నిమ్మకాయల రామకృష్ణ, పోలుకొండ వెంకటేశ్వరరావు, పులపర్తి పెద వెంకటరత్నం, వాలంటీర్లు బండి రేవతి, కానుకొలను హిమబిందు, దిగమర్తి అనంత సిబ్బంది వడ్డాది రాజు, కత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై పూర్తి అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**భీమవరం, మేజర్ న్యూస్:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమం స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రత పై పూర్తి అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రజలను కోరారు.

ఆదివారం స్థానిక అభిరుచి హెూటల్ పక్కన ఉన్న గొల్లవాని తిప్ప కెనాల్ కు ఇరువైపులా ఉన్న గట్ల పై ఉన్న చెత్తను తొలగించేందుకు కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిద శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్వయంగా శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రధాని,రాష్ట్ర ప్రభుత్వం పిలుపుతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నేడు చేపట్టడం జరిగిందన్నారు. దేశం, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో నూరు శాతం పరిశుభ్రత లక్ష్యంగా ఒక రోజు ఒక గంట స్వచ్ఛతా కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా చేపట్టడం జరిగిందన్నారు.

చెత్తను తొలగించడానికి, తగ్గించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, దీనిపై ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. మన ఇంటి తో పాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఆయా ప్రాంతాలు రోగ కారకాలకు దూరంగా ఉంటాయన్నారు. కొంతమంది వారి ఇంటిలోని చెత్తను కాలవల్లో, డ్రెయిన్లల్లో వేయడం వలన త్రాగు జలాలు కలుషితంగా మారి ప్రాణాంతకమైన రోగాలకు కారణం అవుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు మదిలో ఎప్పుడు గుర్తించుకుని, చెత్తను ఇంటి వద్దకు వచ్చిన పారిశుధ్య కార్మికు లకు మాత్రమే అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక ప్రాంతాలలో స్వచ్ఛత





కార్యక్రమాన్ని కంటికి కనిపించే అంత స్పష్టంగా నిర్వహించి సంబంధిత ఫోటోగ్రాఫ్స్‌ను వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు రోడ్డు ఊడవడం లేదు, డ్రైన్ క్లీన్ చేయడం లేదు అనే ముందు ఒక్క క్షణం ఆలోచించి మనం చెత్తను డ్రైన్ లో వేయడం, రోడ్డుమీద పారబోయడం మానుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వలన అనర్థాలు ఏమిటో ప్రతి ఒక్కరికి తెలిసినను దాని నుండి దూరంగా ఉండటం లేదని, సింగిల్ ప్లాస్టిక్ యూసేజ్ ని ఖచ్చితంగా మానుకోవాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను దూరం పెట్టి, పర్యావరణహితానికి దోహదపడేవి వినియోగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

అనంతరం భీమవరం మండలంలోని కొవ్వాడ అన్నవరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మండల అధికారులకు సూచనలు జారీ చేశారు. గ్రామాలలో స్వచ్ఛతకు గ్రామ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని, స్వచ్ఛతపై వారికే అవగాహన కలిగేలా వారిని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రేరేపించాలన్నారు అప్పుడే గ్రామాల పరిశుభ్రతతోపాటు, జల వనరులు కలుషితం కాకుండా నిరోధించగలమని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిష నరు యం శ్యామల, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, తహశీల్దారు వై. రవి కుమార్, యంపిడివో కె.వెంకట లక్ష్మి, మున్సిపల్ ఇంజనీరు పి త్రినాథ రావు, బివిరాజు కళాశాల ప్రిన్సిపాల్ ఐఆర్ కె రాజు, వైస్ ప్రిన్సిపాల్ సి హెచ్ వి సత్యనారా యణ, వార్డు సచివాలయం సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పట్టణ పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- పచ్చదనానికి ప్రాముఖ్యత ఇద్దాం
- టిడిపి నేత కాపా శ్రీనివాసరావు



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం రావిచెర్ల గ్రామాన్ని 'చెత్త రహిత' గ్రామంగా నిలిపేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. రవిచర్ల గ్రామం లో ఆదివారం "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా శ్రమదానం కార్యక్రమం కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నిర్మిద్దామని కోరారు. ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రాంతాలలో మొక్కలను పెంచాలని పిలుపునిచ్చారు. పచ్చదనానికి ప్రాముఖ్యత నివ్వాలని కోరారు. ఈ సందర్భంగా శ్రమదానం నిర్వహించి పలు ప్రాంతాలను శుభ్రం చేశారు.

## 80 ఏళ్లు పైబడిన వృద్ధ ఓటర్లకు సన్మానం



**పెదవేగి మేజర్ న్యూస్:**ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశానుసారం నెం.64 దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం పెదవేగి మండలంలో ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో 80 సం. లు పైబడిన ఓటర్లను సన్మానం చేసి గౌరవించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండల తహశీల్దారు యన్. నాగరాజు కూచింపూడి, కొప్పులవారిగూడెం గ్రామాల్లో పోలింగు కేంద్రాలను పరిశీలించి, అక్కడ ఉన్నటువంటి 80 సం. లు పైబడిన ఓటర్లకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, బూత్ లెవల్ అధికారులు, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న వైసిపి

### మాజీ మంత్రి పితాని



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రాన్ని పాలిస్తున్న వైయస్సార్ పార్టీ హత్యా రాజకీయాలు చేస్తూ, ప్రతిపక్షాలను అణగదొక్కుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నరసాపురంలో జరుగుతున్న నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పితాని మాట్లాడుతూ అభివృద్ధిని పక్కదోవ పట్టించి, ఇసుక, సారా మాఫియాలుగా ఏర్పడి రాష్ట్రాన్నిదోచుకుంటున్నారనివిమర్శించారు. ఎటువంటి సంబంధము లేని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కు ట్రపూరితంగా అరెస్టు చేసి జైలులో పెట్టారన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలో జరిగే ఎన్నికలలో ఆ పార్టీకి బుద్ధి చెబుతారని పీతాని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, 31 వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, గునిశెట్టి సత్యనారాయణ ,సంకు భాస్కర్ నాయుడు, జక్కం వెంకటరెడ్డి, గేదెల రామారావు, ముసుకుడి రవి, కోసూరి త్రినాథ్ రాజు సత్యనారాయణ, బసవని నాగమణి, మల్లాడి మూర్తి ,జక్కం కాశి, జక్కం దశకంఠం, చీకట్లో కనకదుర్గ ,ఎం లక్ష్మి, ఎస్ ఆర్ రేష్మ ,చిరా చిట్టిబాబు, పాలూరు సూర్యనారాయణ, వర్ధినిడు గోపాలకృష్ణ, అడ్డాల రాజు, మారెడ్డి విజయకుమార్, ఘంటసాల బాలాజీ, వైదాని నాగేశ్వరరావు,మాదాసుసాయిమాదాసు,దిలీప్‌కుమార్,జి వెంకటేశ్వరరావు, టీ చంటి ,పి ప్రసాద్, కడిమి ప్రవీణ్ ,భోగి రెడ్డి ముత్యం, రేవుపద్మారావు,ఎస్కే సురేష్, తదితరులు దీక్షలో పాల్గొన్నారుకొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,గుబ్బలనాగరాజు,పాల రాంబాబు, కొల్లుపెది రాజు, గుడాలసునీత,సంఘీభావం తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా భారీ పాదయాత్ర





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కదం తొక్కిన తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు. చివరికి ఆంక్షలు సైతం లెక్కచేయకుండా వేలాదిమంది గా తరలివచ్చిన మహిళలు. జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడు గంటల నుండి పట్టణ గ్రామీణ సిఐ లతో పాటు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది ఎస్ఐ లు డిఎస్పీ శ్రీనాథ్, సుమారు వందమంది పోలీస్ సిబ్బంది గొర్రెల సూరన్న కాంప్లెక్స్ వద్ద మోహరించారు. నాలుగు గంటలు సమీపిస్తున్న సమయంలో నాలుగు మూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు సూరన్న కాంప్లెక్స్ వద్దకు తరలివచ్చారు. ఒక దశలో బైపాస్ రోడ్డు నుండి వస్తున్న తణుకు కొవ్వూరు నిడదవోలు ఉంగుటూరు నియోజకవర్గాలకు చెందిన మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, జవహర్, శేషారావు గన్ని వీరాంజనేయులు పోలీసు ఉన్నతాధికారుల అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసు ఉన్నతాధికారులు నాయకులు మధ్య జరిగిన తోపులాటలో పలువురు కింద పడిపోవడంతో నాయకుల ర్యాలీ మొదలయ్యింది. అప్పటివరకు ర్యాలీ ని నియంత్రించే ప్రయత్నంలో పట్టణ గ్రామీణ సిఐలు నాగరాజు, మూర్తి అన్ని విధాల ప్రయత్నించారు. ఒక్కసారిగా నాయకులు ప్రతిగటించడంతో పోలీసులు చేతులెత్తేసారనే చెప్పాలి. సుమారు అర కిలోమీటర్ పొడుగున సాగిన ఈ పాదయాత్రలో వేలాదిమంది నాయకులు మహిళలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ ప్రారంభమైన కొద్ది నిమిషాలకు ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు ర్యాలీలో కలిసి నినాదాలు చేస్తూ ఎస్వీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ గంధం సతీష్ లు మార్గమధ్యంలో ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ఎస్వీ రంగారావు సర్కిల్ చేరే సమయానికి మూడు గంటల వరకు గృహ నిర్బంధంలో ఉన్న తాడేపల్లిగూడెం తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల మల్లికార్జునరావు అక్కడ ప్రత్యక్షమయ్యారు. గ్రామీణ ఎస్సై రాజు బాబ్జి రాకను గమనించి అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు నినాదాలు చేయడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. అనంతరం ఎస్వీఆర్ సర్కిల్ వద్ద వలవల బాబ్జి మాట్లాడుతూ ర్యాలీని భగ్నం చేసేందుకు పెద్ద ఎత్తున పోలీసులను ప్రభుత్వ యంత్రాంగాన్ని కొట్టు సత్యనారాయణ వినియోగించారని రానున్న కాలంలో అతనికి ప్రజలే బుద్ధి చెప్తారు అంటూ బాబ్జి దూషించారు. జవహర్ మాట్లాడుతూ రిమాండ్ ఖైదీకి శిక్ష పడ్డ ఖైదీకి వ్యత్యాసం తెలియని ఈ నాయకులు అనవసర ప్రేలాపన లు పలుకుతున్నారని చంద్రబాబు కడిగిన ముత్యాలు బయటకు రావడం తద్యం అంటూ కార్యకర్తలలో ఉత్సాహం పెరిగే విధంగా మాట్లాడారు. ఉంగుటూరు మాజీ శాసనసభ్యులకు అన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ 16 నెలల పాటు జైలులో ఉండి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చేసిన అకృత్యాలకు పరాకాష్టయే చంద్రబాబు జైలుకు వెళ్లడం అని కడిగిన ముత్యంల బయటకు రావడం తద్యమని, అటు జనసేనని చంద్రబాబు కలిసి తీసుకునే నిర్ణయాలకు నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించాలని ఈ ప్రభుత్వం కూలదోసి ఎందుకు అన్ని విధాలా ప్రయత్నం చేయాలని పలు పరుష పదజాలాలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి పరిపాలన తీరును ఎండ కట్టారు. కొవ్వూరు నిడదవోలు తణుకు ఉంగుటూరు నియోజకవర్గం కార్యకర్తల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాబ్జి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ 500 మీటర్ల నల్ల జెండా పూను కుని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఎస్వీఆర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. తాడేపల్లిగూడెం పట్టణ గ్రామీణ అధ్యక్షులు వివిధ శాఖల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, షేక్ బాజీ, పద్మనాభం మురళి, రాంప్రసాద్ చౌదరి, ముత్యాల సత్యనారాయణ, పసల కొండ పసల వెంకటాచలం, పసుమర్తి రామ లక్ష్మణ్, దాసరి అప్పన్న పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 12 మంది పేకాటరాయుళ్ల అరెస్టు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పవర్ పేటలో ఒక ఇంటిలో పేకాట నిర్వహిస్తున్న సమాచారాన్ని అందుకున్న ఏలూరు టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై శుభశేకర్ వారి సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. 12 మంది పేకాట నిర్వహిస్తున్న వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి పది సెల్ ఫోన్లు 61,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.వారిపై ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లుగా టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

## మండలంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమము



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోనిసీతారాంపురం సౌత్ గ్రామ పంచాయతీ నందు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమములో భాగముగాఈ కార్యక్రమం నిర్వహించారు.సీతారాంపురం సౌత్, సీతారాంపురం నార్త్, రాజుగారితోట సర్పంచులు, యంపిటిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి, సిబ్బంది, డీపీఆర్సి జిల్లా కో ఆర్డినేటర్ ఎడ్వర్డ్ , విస్తరణ అధికారి, మండల విద్యాశాఖాధికారిలు, ఉపాధి హామీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వై.కే.పి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం..





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై కూడా ప్రజల బాధ్యతగా ఉండాలని ఎంపీపీ కోర్స పోచమ్మ, సర్పంచ్ చిర్రి జగదాంబ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తాసిల్దార్ జి సుందర్ సింగ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో స్వచ్ఛతా-హీ-సేవ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఒక గంట పాటు శ్రమదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పరిసరాల శుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుందర్ సింగ్, ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో కే ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్, సూపరిండెంట్ మంగతాయారు పరిసరాలను శుభ్రంగా చేశారు. అంతకు ముందు ముగ్గురు వృద్ధులకు తాసిల్దార్ సుందర్ సింగ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, సచివాలయ కార్యదర్శి తాటి లక్ష్మీ ప్రసన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ కన్నయ్య, డిజిటల్ అసిస్టెంట్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుతాళ్లులో పరిసరాలు శుభ్రం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులుపరిసరాలను శుభ్రం చేశారు.పంచాయతీ,స్కూలు భవనాలు సమీపాలు,అంగన్వాడీ కేంద్రాలు,రోడ్ల ఇరువైపులాఉన్న మొక్కలనుచెత్తను తొలగించారు. య ర్రం శెట్టి పాలెంలో తూర్పు తాళ్ళులో తదితర గ్రామాల్లో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సెక్రటేరియట్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వం

### రావిపాడు గ్రామంలో జనసేన పల్లెపోరులో 'బొలిశెట్టి'



**పెంటపాడు, మేజర్ న్యూస్:** ఆదివారం జరిగిన పల్లెపోరు లో భాగంగా రావిపాడు గ్రామ సాయిబాబా గుడిలో దర్శనానంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలను నచ్చి వందమందికి పైగా పెంటపాడు మండల అధ్యక్షురాలు పెనుబోతుల సోమలమ్మ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా పార్టీ కండువా వేసి జనసేనలోకి ఆహ్వానించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ గ్రామాలలో జనసేనపై ఇంత విశిష్ట స్పందన రావడంపై బొలిశెట్టి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా గాని మంచినీటి సమస్యను తీర్చలేక పోయిందని ఈ గ్రామంలో మూడు మంచినీటి ట్యాంకులు ఉన్న ఒక చిన్న చెరువు ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని నీరు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనీ గుక్కెడు నీటి కోసం ప్రజలు బిందులు పట్టుకొని పరుగులు తీస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనీ ప్రస్తుత పరిస్థితుల్లో నీటి కొరత తీవ్రంగా ఉందనే ప్రజల తీవ్రంగా అవస్థలు పడుతున్నారనీ శ్రీనివాస్ అన్నారు.మంచినీటి సమస్య అధికంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామ ప్రజలు మండిపడుతున్నారనీ ఓట్ల కోసం గడప తొక్కే నాయకులు ఇప్పుడు నీటి సమస్యను పరిష్కరించ పోవడంతో వైసీపీ నాయకుల తీరును తప్పు పడుతూ జనసేన పల్లెపోరు కార్యక్రమంలో రావిపాడు గ్రామ ప్రజలు బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ, స్థానిక నాయకులుములగాల శివ కేశవ,కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు, ములగాల. ప్రసాద్, ద్వారబంధం వెంకట సురేష్, వంగూరి వెంకట సుబ్బారావు, వంగూరు శివ నాగేశ్వరరావు, అయితం శ్రీనివాస్, మదాసు శ్రీనివాస్,మదాసు చంద్రశేఖర్, మునగాల స్వర్ణ రాజు, వంగూరి పాండురంగారావు, ములగాల పనింద్ర, కడియం శివ, కోనపురెడ్డి రాజేష్, తిలకలపల్లి మణికంఠ, వీర మహిళలు ద్వారబంధం కనకదుర్గ, సజ్జ పని, పాతే జోష్ణ తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## రైల్వే పట్టాలపై శ్రమదానం చేసిన చాంబర్ కళాశాల వాలంటీర్లు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రినరేంద్ర మోడీ పిలుపు మేరకు స్థానిక బిఆర్ఆర్ అండ్ జికేఆర్ చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్లు వాలంటీర్లు పాలకొల్లు రైల్వే స్టేషన్ లో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమం భాగంగా స్టేషన్ మొదటి, రెండవ ఫ్లాట్ ఫామ్ ట్రాక్ లలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను,ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేషన్ మాష్టర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఛాంబర్స్ కళాశాల వారు పట్టణంలోస్వచ్ఛందమైనసేవచేయడం అభినందనీయం. ఇలాంటి మంచి పనులు మిగతా వారు కూడా చేయాలని ఈకళాశాలవారినిఆదర్శంగాతీసుకోవాలని కోరుకుంటూ. దీనికి సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు వాలంటీర్లను అభినందించారు. కళాశాల చైర్మన్ కె వి ఆర్ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు సేవ చేస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. కరస్పాండెంట్ కె. రామరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నారు. ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థులు ఇలా సేవా దృక్పథంతో ఉండడం నాకెంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కే రాంబాబు టి రాధా మాధవి. వి సామ్యూల్ , వాలంటీర్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 2.20 లక్షల మంది పెన్షనర్లకు రూ. 61.06 కోట్లు పంపిణీ

### 78 శాతం గాంధీ జయంతి రోజు కూడా పంపిణీ

**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ పెన్షన్ల పంపిణీకొనసాగుతోంది. అదివారం తెల్లవారుఝాము నుంచే ఇంటింటికివెళ్లి వాలంటీర్లు పెన్షన్లను అందిస్తున్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2.80 లక్షల మంది పెన్షనర్ల కోసం రూ. 77.83 కోట్లువిడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం.లబ్ధిదారులకు ఏమాత్రం శ్రమ, ఇబ్బందులు లేకుండా వారి ఇంటికే వాలంటీర్లు వెళ్లి పెన్షన్లు అందజేస్తూ వస్తున్నారు. ఈ జనసంక్షేమ పథకం కోసం నిధులు కేటాయింపు విషయంలో వెనకడుగు వేయట్లేదు రాష్ట్ర ప్రభుత్వం. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా.. వృద్ధులు, దివ్యాంగులు,పలు రకాల చేతివృత్తిదారులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకుఆసరా కోసం పింఛన్లు నెలవారీగా అందజేస్తూ వస్తోంది . 2023 అక్టోబర్ నెలకుగానూ రూ.77.83 కోట్ల నిధుల్ని విడుదల చేయాగ అదివారం రాత్రి 9.00 గంటల వరకు 2,20,095 మందికి 61 కోట్ల 06 లక్షల రూపాయలను పంపిణీ చేశారనీ డి ఆర్ డీ ఏ పిడి డా. ఆర్. విజయరాజు తెలిపారు.